# Arrange essential facilities for IPL-2023: CP Chauhan

PNS ■ HYDERABAD

Arrange minimum essentials like drinking water, toilet facilities and necessary parking arrangements to avoid any inconvenience to the audience, said Chauhan, Commissioner of Rachakonda, for IPL-2023.

He held a review meeting with Sunrisers team representatives, Hyderabad Cricket Association Board of Control for Cricket in India representatives and police officials at the Rajiv Gandhi International Cricket Stadium in Uppal.

The CP ordered the officials to take all necessary security precautions for the matches to be held in Rachakonda Commissionerate. Organising cricket in Rachakonda Commissionerate is a great opportunity and the officials have been instructed to make adequate security arrangements and ensure that no inconvenience is caused to the spectators. The Sunrisers team has been instructed to ensure that there is no confusion in the distribution of tickets.



***The CP ordered the officials to take all necessary security precautions for the matches to be held in Rachakonda Commissionerate. Organising cricket in Commissionerate limits is a great opportunity and the officials have been instructed to ensure that no inconvenience is caused to the spectators***

Organisers were advised to take due care in issuing passes to media representatives and others. It was suggested to arrange minimum needs like drinking water, toilet facilities and necessary parking arrangements to avoid any inconvenience to the audience. It was suggested to install CCTVs in the vicinity of the stadium. Everyone's movements will be recorded in CCTV cameras. He said that strict action will be taken against those who sell fake tickets and distribution of tickets will be done in full transparency and no rumours should be believed.

# RACHAKONDA POLICE PAD UP FOR IPL MATCHES

DC CORRESPONDENT
HYDERABAD, MARCH 20

Rachakonda police commissioner D.S. Chauhan on Monday stated that the police have made elaborate security arrangements for the 2023 edition of Indian Premier League (IPL) T-20 cricket matches. Chauhan, held a meeting with Sunrisers team representatives, Hyderabad Cricket Association (HCA) and BCCI regarding the security arrangements at Rajiv Gandhi International Cricket Stadium in Uppal.

Chauhan said, the officials were ordered to take all necessary security precautions for the matches to be held at Uppal cricket stadium.

Organising cricket competitions in the commissionerate is a great opportunity and the officials have been instructed to make adequate security arrangements and ensure that no inconvenience is caused to the spectators, the commissioner said.

The Sunrisers team has been instructed to ensure that there was no confusion in the distribution of tickets. Organisers are advised to take due care in issuing passes to media representatives and others, he said.

It is suggested to arrange minimum needs like drinking water, toilet facilities, parking arrangements, etc. It is also suggested to install CCTVs in the vicinity of the stadium. He said that strict action would be taken against those who sell fake tickets. Distribution of tickets would be done in full transparency and no rumours should be believed, he added



# ఐపీఎల్ 2023 క్రికెట్ పోటీల నిర్వహణ

- పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు.. కమిషనర్ డి ఎస్ చౌహాన్

**మల్కాజిగిరి, ముద్ర :** త్వరలో ప్రారంభం కానున్న 2023 ఐపీఎల్ క్రికెట్ పోటీల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్ రైజర్స్ టీమ్ ప్రతినిధులు, హెచ్ సీఏ, బీసీసీఐ , పోలీసు అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్ ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప అవకాశం అని, ఎన్ని సవాళ్ళు ఎదురైనా తగిన విధంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని సన్ రైజర్స్ బృందానికి సూచించారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, సీసీ టీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. సమావేశంలో రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డీసీపీ ట్రాఫిక్ అభిషేక్ మొహంతి , డిసిపి మల్కాజ్ గిరి జానకి , డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, ఓ ఎస్ డి మహేష్, ఏసిపి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐపీఎల్‌కు పటిష్ఠ భద్రత

- బ్లాక్‌లో టికెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు
- హెచ్‌సీఏ, బీసీసీఐ ప్రతినిధులతో సీపీ సమావేశం



ఉప్పల్ స్టేడియాన్ని సందర్శించిన సీపీ డీఎస్ చౌహాన్

హైదరాబాద్ సిటీ, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఐపీఎల్-2023 క్రికెట్ పోటీలకు ఉప్పల్ స్టేడియంలో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు రాచకొండ సీపీ డీ.ఎస్. చౌహాన్ తెలిపారు. బీసీసీఐ, హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ టీమ్ ప్రతినిధులతో కలిసి సోమవారం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ.. అభిమానులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. టికెట్ల పంపిణీలో గందరగోళం లేకుండా చూడాలని సన్‌రైజర్స్ బృందానికి సీపీ సూచించారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్లాక్‌లో టికెట్లు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. టికెట్ల పంపిణీ పారదర్శకంగా జరుగుతుందని, పుకార్లను నమ్మవద్దని సూచించారు. సమావేశంలో జాయింట్ సీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ డీసీపీలు అభిషేక్, శ్రీనివాస్, మల్కాజిగిరి డీసీపీ జానకి పాల్గొన్నారు.